# స్వప్న కిరణం

## ఈ వారం శృంగార కథ

''ఏమండోయ్! మీ కోసం ఎవరో వచ్చారు!'' బాత్రూంలో స్నానం చేస్తున్న భర్త రామచంద్రకు వినబడేట్లు అరిచింది స్వప్న.

''ఎవరో కాస్త కనుక్కోరాదూ!'' అక్కడి నుండే అరిచాడు రామచంద్ర.

''మీ పేరేంటండీ?'' వినయంగా అడిగింది స్వప్న, భర్త కోసం వచ్చిన ఆగంతకుణ్ణి.

''నా పేరు కిరణ్ అండీ, మీ వారి ఊరే మాది కూడా. హైదరాబాద్ పని మీద వచ్చాను'' తన పరిచయం చేసుకున్నాడు కిరణ్ ఉరఫ్ మిత్రా.

''ఓహ్! అలాగా! ఆయనకు చెబుతాను!'' అంటూ స్వప్న వెనక్కి తిరిగబోతుంటే కిరణ్ అడ్డుకున్నాడు మాటలతో— ''నాకు తొందరేమీ లేదు'' అంటూ ఓ కుర్చీలో కూర్చున్నాడు.

''అలాగే'' అంటూ లోపలికి వెళ్ళిపోయింది స్వప్న.

ఆమె నడకలో కదులుతున్న భాగాలను ఏకాగ్రతగా చూసి ఒక క్షణం ఆనంద పారవశ్యానికి లోనై, తప్పు, తప్పు అని మనసులో అనుకున్నాడు.

''ఏరా! నీవ్రా మిత్రా! ఎన్నాళ్ళకి వచ్చావురా!'' అంటూ మిత్రాని ఏకంగా కౌగిలించుకున్నాడు రామచంద్ర.

''ఇద్దరిదీ అంత గాఢ స్నేహం కాబోలు!'' వాళ్ళ కౌగిలింత చూసి భుజాలు ఎగరేసింది స్వప్న.

ఇద్దరికీ కాఫీలు అందిస్తుంటే రామచంద్ర, మిత్రతో ''మీట్ మై భాగస్వామి— స్వప్న!'' అని, స్వప్నతో— ''స్వప్నా! వీడు మా వూరే! నాకు పరమ మిత్రుడు. ఇండియన్ రైల్వేస్‌లో ఉద్యోగం!'' అంటూ పరిచయం చేశాడు.

ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. పెదాలు విచ్చుకున్నాయి. నమస్కారాలు చెప్పుకున్నారు.

''బ్యూటీ ఫుల్!'' నిశితంగా స్వప్న కళ్ళలోకి చూస్తూ అనుకున్నాడు కిరణ్

''మాంఛి వస్తాదులా వున్నాడు!'' మనసులో అనుకుంది స్వప్న.

''స్వప్నా! టిఫిన్ రెడియా!'' అడిగాడు రామచంద్ర.

''ఆ!'' అంది స్వప్న.

''అయితే! వడ్డించు. లాగించేద్దాం!''

స్వప్న లోపలికి వెళ్ళిపోయింది.

''ఆ చెప్పరా మిత్రా! హైదరాబాద్‌లో ఏం పని? ఎంత కాలం ఉంటున్నావ్?'' తొందర పెట్టాడు రామచంద్ర.

''ఒరేయ్! వెస్టర్న్ రీజియన్‌లో పని చేసి బోర్ కొట్టేస్తోందిరా. సౌత్ సెంట్రల్‌కి, వచ్చి ఇక్కడే సిటీలోనే ఫిక్స్ అయిపోదామని ఆలోచన. ట్రాన్స్‌ఫర్‌కి రికమెండ్ చేయించుదామని వచ్చాను. ఆ పని అయింది. రెండు రోజుల్లో ఆర్డర్ ఇవ్వచ్చు'' కిరణ్ మాటలను అడ్డుకుంటూ రామచంద్ర—

''అయితే రెండు రోజులు హైదరాబాద్‌లో మకామన్నమాట హోటల్ గీటల్ అని అరిస్తే ఊరుకోను. ఈ రెండ్రోజులు నీ బస ఇక్కడే! ఇది నా ఆర్డర్! అంతే!''

ఏదో చెబుదామని నోరు తెరిచిన కిరణ్ రామచంద్ర మాటలు విని ఇంకేమీ అనలేకపోయాను.

''రెండ్రోజులు ఇక్కడే!'' అన్న ఆలోచన మనసులో మెదిలి హృదయం ఆనందంగా, తీయగా మూలిగింది ఎందుకో— తెలిసేలోగా కిరణ్‌ని టిఫిన్ తినడానికని లోపలికి లాక్కుపోయాడు రామచంద్ర.

కాస్త సిగ్గుపడుతూ తింటుంటే—

''ఒరేయ్ ఏంట్రా ఆ సిగ్గు! నీవూనూ! కొత్త పెళ్ళి కొడుకులా! నీ పెళ్ళి అయ్యాక ఆ పని చేద్దువు గాని! ఈ రెండ్రోజులూ సిగ్గుపడమాక! కావలసింది అడుగు, డోంట్ హెసిటేట్!

ఇద్దరూ ఒక ఈడు వాళ్ళయినా రామచంద్ర పెళ్ళి రెండేళ్ళ క్రితం తల్లి బలవంతాన జరిగిపోయింది.

''బైదిబై! మిత్రా నేను ఆఫీసుకు సెలవు పెట్టే స్థితిలో లేమురా! ఇది మీ ఇల్లులాగే మసలుకో! స్వప్నతో ఏది కావాలన్నా అడుగు!'' అని కిరణ్‌తో అని,

''స్వప్నా! మిత్రాకి ఏ లోటు లేకుండా చూడు! వస్తా!'' అంటూ హడావుడిగా ఆఫీసుకు వెళ్ళిపోయాడు రామచంద్ర.

అరగంటదాకా సోఫాలోనే కూర్చుండి పేపరు పూర్తిగా చదివి లేచాడు కిరణ్. ''స్నానం చేయాలి'' అనుకున్నాడు. ''ఎలా అడగాలో! స్వప్నతో కొద్దిగా కూడా పరిచయం లేదు. ఆమె ఎలాంటి మనిషో! కలివిడిగా వుండి కలిసిపోయే రకమైతే బాగానే ఉండుంది. లేక ఏ నాట్ పద్ధతి అయితే మాత్రం వెంటనే లాడ్జింగ్‌కి వెళ్ళిపోవాలి!'' అన్న నిశ్చయానికి వచ్చి పెరట్లోకి బయలుదేరబోతుంటే, స్వప్నే ఎదురయింది.

''స్నానం చేస్తారా?'' అంది.

''అరె! మీకెలా తెలుసు? సరిగ్గా ఇదే విషయం మీతో ఎలా అడుగుదామా అని మథన పడుతున్నాను!'' అన్నాడు కిరణ్ నవ్వుతూ.

''మానసిక శాస్త్రం గురించి నాకు తెలియదు గానీ! వెళ్ళి స్నానం చేయండి!'' అంది చిన్నగా నవ్వుతూ.

కిరణ్ స్నానం చేసి వచ్చేసరికి డ్రెస్సింగ్ టేబుల్ సర్ది ఉంచింది.

''అది మీ బెడ్! విశ్రాంతి తీసుకోవాలి ఉంటే విశ్రమించవచ్చు!'' అనేసి వెళ్ళిపోయింది.

''అందమైనది— తెలివైనది కూడా!'' చిన్నగా నవ్వుకున్నాడు కిరణ్.

మొదటిసారి స్వప్న గురించి దీర్ఘంగా ఆలోచన చేశాడు. విశాలమైన కళ్ళు శరీరాని కంతటికే ఆకర్షణ! ముక్కు... అది... ఏ పువ్వో తెలియటం లేదు.

గులాబీ రేకలలాంటి నునుపైన చర్మం... ఒక్కసారి టచ్ చేస్తే... నిజంగా తాకినంత సంబరపడిపోయాడు కిరణ్.

అవి... ఎంత బలంగా ఉన్నాయో! చూస్తుంటే ఒళ్ళు జివ్వుముంటుంది. మగాడికి కోరిక పుట్టించేది బహుశ అవి ఒక్కటే కాబోలు! ఆలోచిస్తున్నా కొద్దీ వింతగా, ఆశ్చర్యంగా అనిపించింది కిరణ్‌కి. ఆలోచిస్తూ అలాగే మంచం మీద వాలిపోయాడు.

● ● ●

స్నానం చేసి టవల్ చుట్టుకొని బెడ్ రూం లోకి వచ్చింది స్వప్న. తలుపు మెల్లిగా చేరవేసి నిలువుటద్దం ముందు నిలబడి తడి టవల్‌ను తీసి దూరంగా విసిరేసింది. మరో టవల్‌తో శరీరాన్ని అద్దుకుంది. విసిరేసిన టవల్ సరిగ్గా వెళ్ళి కిరణ్ ముఖం మీద పడడంతో చటుక్కున మేలుకున్నాడు. ముఖం మీద పడిన టవల్‌ని మెల్లిగా జరిపాడు. దూరంగా... డ్రస్సింగ్ టేబుల్ ముందు... నగ్నంగా స్వప్న... కిరణ్ శరీరం కట్టెలా బిర్ర బిగుసుకుపోయింది. కంటి రెప్పలు ఆర్పడం మానేసి చూస్తుండి పోయాడు.

శరీరమంతా తుడుచుకుంది స్వప్న. వంపులు తిరుగుతున్న శరీరం కదిలికల్లో అల్లల్లాడుతున్న వక్షోజాలు! సన్నటి నడుము చుట్టూ తిరుగాడుతున్న నాభిలోయ! వంగినపుడు విప్పారుతూ, నిలుచున్నప్పుడు సన్నముపుతూన్న ఘనమైన పిరుదులు! శరీరంపై అందిన చోటల్లా పౌడర్ అద్దుకుంటూ అద్దంలో అందాలను పరిశీలించుకుంది స్వప్న. మొహానికి బొట్టుబిళ్ళ అద్దుకుని వక్షోజాలు సైజులను చూసుకుంది. జఘన ద్వయాన్ని సున్నితంగా టయిల్ ఆఫ్ ఓలేతో రుద్దుకుని బట్టల కోసం వెను దిరిగింది.

అప్పుడు కనిపించాడు స్వప్నకు కిరణ్!

కెవ్వున కేక వేసింది... కాని... శబ్దం గొంతులోనే నిక్షిప్తమై పోయింది. అప్రయత్నంగా రెండు చేతులూ పైకి లేచి ఎదను కప్పుకున్నాయి. కదలడానికి కాళ్ళు రాలేదు కాబోలు శిలలా నిలుచుండి పోయింది ఒక్క నిముషం దాకా!

అటువైపు కిరణ్ పరిస్థితి కూడా అలాగే అయింది. చూసినంత సేపు చూసి ఆనందించాడు కాని ఇప్పుడు స్వప్న స్వయంగా తనను చూస్తుండడంతో తేలుకుట్టిన దొంగలా అయ్యాడు.

గబుక్కున తువ్వాలు ముఖం మీదికి లాక్కున్నాడు కిరణ్. అప్పుడు స్పృహలో కొచ్చింది స్వప్న! ఒక్క ఉదుటున తలుపు తెరుచుకుని బయటికి పారిపోయింది.

అరగంట సేపు మథనపడ్డాడు కిరణ్ ఆ మంచం మీద నుండి ఎలా లేవాలి? ఎలా స్వప్నకు ఎదురు పడాలి?

"ఛీ!ఛీ! ఎంత తెలివి తక్కువ దాన్ని నేను! ఆయన ఉన్నాడన్న ధ్యాసే లేదు! ఛ! మొత్తం చూసినట్లే ఉన్నాడు! ఎలా మొహం చూపెట్టాలి ఆయనకు?

భోజనం వేళయింది! ఎలా పిలవాలి?

- పద్మజ శర్మ



ఆయనకు మాత్రం ఉండొద్దూ? ఎలా చూశాడో! ఛీ! తలుచుకుంటేనే ఒళ్ళు జల్లుమంటోంది. శరీరం అంతా ఎవరో గిలిగింతలు పెట్టినట్లుగా ఉంది. సర్లే! ఏమయితే అది అవుతుంది. నిండా మునిగాక చలేమిటి?

"ఏమండీ!... ఏమండీ?"

'ఎవరా పిలిచేది? అనుకుంటూ మెల్లిగా తువ్వాలు తీశాడు కిరణ్ మొహం మీది నుండి.

"భోజనానికి లేవండి!" కోకిలలా ఉంది కంఠం.

"ఆకలిగా లేదండీ!" మారాం వేశాడు కిరణ్.

"లేకేం? అన్నం ముందు కూర్చుంటే ఆకలి అదే అవుతుంది రండి!" తప్పదన్నట్లు లేచాడు కిరణ్.

అన్నం ముందు కూర్చున్నాడే గానీ స్వప్నను చూడటానికి మాత్రం భయంగా ఉంది.

"అంత సిగ్గుపడితే ఎలా?" అంది నవ్వుతూ.

మరింత కుంచించుకు పోయాడు ఆ మాటకి.

"అంతా చూశారా?"

తక్కున తలెత్తాడు కిరణ్.

"అంతా చూశారు కదూ? ఈ విషయం ఆయనతో చెప్పకండి!" చెప్పరు కదూ అన్నట్లు చూసింది స్వప్న.

"అలాగే!" తలూపాడు కిరణ్ అమాయకపు బాలుడిలా.

"చూసింది మరిచి పోతారా?"

ఎలా మరవను? అన్నట్లు చూశాడు కిరణ్.

"మరిచిపోకండి!"

చెవులు బద్దలై పోయినట్లు ఫీలయ్యాడు కిరణ్.

ఆశ్చర్యంగా చూశాడు స్వప్నవైపు.

కాని అక్కడ స్వప్న లేదు. అప్పటికే అక్కడి నుండి మాయమయింది.

• • •

"తొందరగా తెములండి!" ఆర్డరు జారీ వేశాడు రామచంద్ర.

"ఎందుకుట?" అమాయకంగా అడిగింది స్వప్న.

"మనం సినిమాకి వెళుతున్నాం!" నవ్వాడు.

"ఓహ్! గొప్ప ఆలోచన!" సంతోష పడింది స్వప్న.

"మీరు వెళ్ళండిరా రామచంద్రా! నాకు సినిమాలంటే పరమ బోరు! పానకంలో పుడకలా తానెందుకు అన్నట్లు ఊహించుకుని అన్నాడు కిరణ్.

"ఒరేయ్! ఏదీ... మొహం ఇలా చూపించు..." అంటూ కిరణ్ ముఖంలోకి చూశాడు రామచంద్ర.

నేను రాను అనేసరికి స్వప్న హృదయం డీలా పడిపోయింది. 'నీవు రాకపోతే ఇక సినిమా చూసి ఏం ఆనందం?' అనుకుంది.



"నీకు పరమబోరైనా... పూర్తి బోరైనా ఈ రోజు సినిమాకి వస్తున్నావ్!"

'తప్పదా?' అన్నట్లు చూశాడు కిరణ్

నీవు రావాలి! అన్నట్లు చూసింది స్వప్న కిరణ్ ని.

'తప్పదు కాక తప్పదు.'

ముగ్గురు కలిసి సినిమాకి వెళ్ళిపోయారు ఆటోలో—

• • •

అలసిపోయిన రామచంద్ర ఆదమరచి నిద్రపోయాడు. కిరణ్ పక్క గదిలో మంచం మీద బోర్లా పడుకుని కళ్ళు మూసుకుని స్వప్న మందిరంలో విహరిస్తున్నాడు. కళ్ళు మూసుకుని అందమైన కలలు కంటున్నాడు. నిద్ర ఎంతకూ రానంది.

ఇటు గదిలో పక్కలో గురకలు పెడుతున్న భర్తను చూసి 'ఇది ఇంతే!' అని నిట్టూర్చింది. కళ్ళు మూతలు పడడం లేదు. భర్త శరీరాన్ని గట్టిగా వాటేసుకున్నా ఆయనలో ఉలుకూ పలుకూ లేదు. శరీరంలో కోరికలు నాగుపాముల్లా బుసలు కొడుతున్నాయి. వేడి నిట్టూర్పులు శరీరాన్ని అసహనపరుస్తుంటే ఎదలు తీపులు తీస్తున్నాయి. తలగడను తీసి వక్షోజాలకి ఆనించుకుని గట్టిగా హత్తుకుంది. మరింత ఆరాటం పెరిగిందే తప్ప తగ్గలేదు.

మధ్యాహ్నపు సంగతి లీలగా జ్ఞాపకం వచ్చింది. కోరికలు అల్లా ఎగిసిపడి శరీరాన్ని దూది పింజల్లా లేపేశాయి. భర్తను తనవైపు తిప్పుకుంది. ఊహూ... అటు తిరిగి గురకలు ప్రారంభించాడు.

ఏదో మేఘం అలవోకగా వచ్చి స్వప్న శరీరాన్ని సుతిమెత్తగా తగిలింది. అంతే! మెల్లగా ఎగిరింది స్వప్న శరీరం గాలిలో తేలుతూ తేలుతూ వెళ్ళింది. తలుపు తీసి బయటికి నడిచింది. కిరణ్ పడుకున్న గది తలుపు అలవోకగా తీసి చూసింది. బోర్లా పడుకున్నాడు కిరణ్. మెల్లిగా నడిచింది లోపలికి. మరింత మెల్లగా మంచం మీదికి చేరింది. కిరణ్ కదిలాడు. ఏవో సువాసనలు ముక్కు పుటాలను అదరగొట్టాయి. ఏమిటా అని తలెత్తాడు. పక్కలో స్వప్నాధి దేవత!

'ఆ! కలా? నిజమా?'

"కలలాంటి నిజం" అంది సుస్మితంగా స్వప్న.

"ఈ రాతిరి నీ కోసం ప్రియా! నాలోని

అగ్నిని చల్లార్చు. నాలోని ఆర్తిని తీర్చు! రగులుకుంటున్న కామ విస్ఫురణను తగ్గించు! నాలో విచ్చుకుంటున్న కోర్కెల పూలను నీ కిరణాల వార్చి, మధువును గ్రోలి మధుర్యాన్ని పంచు ప్రియా! ఈ జన్మను ఆనందంలో ముంచెత్తు!" ఆబగా, ఆర్తిగా కిరణ్ ని హత్తుకుపోయింది స్వప్న.

కిరణ్ స్వప్న చర్యలకు విస్తుపోయాడు. ఆమె అతణ్ణి ఒడిసి పట్టుకునే సరికి బిగుసుకుపోయాడు. ఆమెను వదిలించుకునే ప్రయత్నం చేస్తూ—

"ఏమండీ! నన్ను వదలండి. నేను మీ... మీ భర్తను కాను!"

స్వప్న మాత్రం మరింత గట్టిగా హత్తుకుంటూ, మత్తుగా—

"అది నాకు తెలుసు కిరణ్! నన్ను కాదనకు. నాలో విరజిమ్ముతున్న ఈ లావాని ఆపు! నాలోని కామాగ్ని పర్వతాన్ని చల్లార్చు!" తాను పడిపోతూ కిరణ్ ని వాటేసుకుంది.

కిరణ్ కి ఏమి చేయాలో పాలుపోలేదు. నీటిలో పడ్డ ఎలుక మాదిరి అయింది పరిస్థితి!

స్నేహితుడి ఇంటికి వచ్చి, స్నేహితుడ్ని భార్యను... ఎంత అపచారం! ఎంత తప్పు!

'కాని ఈ స్వప్న వినడం లేదే! ఆమెలో విజృంభిస్తున్న కామాన్ని ఎలా ఆపను?'

"రా డియర్! ఇంకా ఆలస్యం ఎందుకు!" అంటూ కిరణ్ చేయి పట్టుకొని లాగింది. ఆ విసురుకు స్వప్న మీద పడిపోయాడు కిరణ్. అమాంతంగా తన కౌగిలిలో బంధించింది స్వప్న. కిరణ్ శరీరంలో వెచ్చదనం నిండిపోతుంది. నరాలు లాగుతున్నాయి. ఒళ్ళంతా ఏదో తెలియని జలదరింపుకు గురవుతోంది. కళ్ళు అరమోడ్పులవుతున్నాయి. స్వప్న చేతులు కిరణ్ శరీరంలో దేని కోసమో వెదుకుతున్నాయి. కిరణ్ శరీరంలో రక్తం ఉప్పొంగుతోంది. మెల్లి మెల్లిగా స్వప్నని ఆక్రమించుకున్నాడు. ఒకరిలోకి మరొకరు చేరిపోవాలన్న ఆరాటం! రెండు శరీరాల పోరాటం!

చీకటి లోకి సన్నటి కాంతి రేకలు ఉద్భవిస్తున్న వేళ! మెల్లగా స్వప్న కళ్ళు తెరిచింది. పక్కన నిస్సహాయంగా కిరణ్! యుద్ధ భూమిలో చివరిదాకా పోరాడి, అలసి పడిపోయిన యోధాగ్రేసరుడిలా ఉన్నాడు.

"థాంక్స్ కిరణ్! ఇన్నాళ్ళుగా నాలో చెలరేగిపోతున్న కోరికలకు వెచ్చదనాన్ని ఇచ్చావు. ఇన్నాళ్ళుగా కాగిపోతున్న నా శరీరానికి చల్లదనాన్ని పంచావు! నాలో రగులుతున్న స్త్రీత్వానికి నిండుదనాన్ని ఇచ్చావు. నీవల్ల నా కడుపు పండితే నీపేరే పెట్టుకుంటాను. మా వారు చూడటానికి వీరుడిలా ఉన్నా నీలోంచి నాలోకి ప్రవహించిన లావా లాంటి మగతనం ఆయనలో లేదు. వయసులో ఉన్న నేను ఎన్నాళ్ళని తట్టుకుంటాను చెప్పు! ఇన్నాళ్ళుబట్టి నిగ్రహించుకున్నాను. ఇప్పుడనిపిస్తుంది. నా ఈ ఎదురు చూపు నీ కోసమే అని. ఇప్పుడు నాకెంతో హాయిగా ఉందో! నీవున్న రెండు రోజులు ఈ హాయిని పంచు. నాలో కొంత అగ్ని చల్లారుతుంది. మళ్ళీ రాత్రికి కలుద్దాం. వస్తా!" అంటూ నిద్రపోతున్న కిరణ్ పెదవులపై సున్నితంగా ముద్దాడి, చీర చుట్టుకొని తన బెడ్ రూంలోకి వెళ్ళి భర్త పక్కన చేరింది స్వప్న.

స్వప్న తనని అంత బలవంతంగా ఎందుకు అనుభవించిందో ఎంత బుర్ర బద్దలు కొట్టుకున్నా అర్థం కాలేదు.

రెండేళ్ళ తర్వాత ఒకనాడు రామచంద్ర స్వప్నతో కలిసి తన పెళ్ళికి వచ్చినప్పుడు షాక్ అయ్యాడు కిరణ్ స్వప్న చేతుల్లో ఉన్న బాబుని చూసి! ఆ పిల్లాడు అచ్చం కిరణ్ మాదిరిగానే ఉన్నాడు.

బాబును చూపిస్తూ స్వప్న కిలకిలా నవ్వుతోంది. కిరణ్ కి మాత్రం రెండేళ్ళ క్రిందటి దృశ్యాలు ఎదురుగా కనబడుతూంటే సిగ్గుతో తలదించుకున్నాడు. ●

## "కోహినూర్ వజ్రం ఒక శాపమా?"

నవరత్నాలు ధరించటం వెనుక మంచి చెడుల ప్రభావం వుంటుందనీ, అవి జాతక బలంతో సరిపడకపోతే ఆ మనిషి పతనమయిపోతాడని చాలామంది నమ్ముతారు. 'అది ఎంతవరకూ నిజమూ' అనే విషయాన్ని పక్కనబెడితే, కోహినూర్ వజ్రం గురించి విననివారుండరు. 900 కేరెట్ల అతి విలువైన వజ్రం అది. ఈ రోజు దాని విలువ సుమారు మూడు మిలియన్ల పౌండ్లు అని అంచనా వేశారు. అది ఇప్పుడు లండన్ మ్యూజియంలో వుంది.

కోహినూర్ వజ్రం భారతదేశంలో ఉన్నప్పుడు, దానిని పొందిన ఏడుగురు భారతీయ చక్రవర్తులు కష్టనష్టాలతో బాటు ప్రాణాలను పోగొట్టుకొన్నారని చరిత్ర చెబుతోంది.

1926వ సంవత్సరంలో 'పానిపట్' యుద్ధం జరిగినప్పుడు, ఓడిపోయిన గ్వాలియర్ మహారాజు కోహినూర్ వజ్రాన్ని హుమాయూన్ చక్రవర్తికి ఇచ్చేవరకూ ఆ వజ్రం గురించి ఎవరికీ తెలియదట. 1556వ సం.లో మేడపై నుండి దిగుతూ కాలుజారిపడిపోయి, రెండు రోజుల తర్వాత విచిత్ర పరిస్థితిలో చనిపోయిన హుమాయూన్ కోహినూర్ శాపానికి గురైన మొదటి చక్రవర్తి. ఆ తరువాత ఆ వజ్ర ప్రభావానికి సంబంధించిన ఆధారాలు లేవు. కానీ, మళ్ళీ ఆ వజ్రాన్ని గోల్కొండ నవాబుల చేతుల్లోంచి అపహరించిన 'జుమ్లా' అనే వ్యక్తి జహంగీర్ కుమారుడైన షాజహాన్‌కు దానిని బహూకరించాడట.

షాజహాన్ ఆ వజ్రాన్ని తన కిష్టమైన వజ్రాల నెమలి సింహాసనంలో అలంకరించగానే, అతని జీవితం విషాదంగా మారటం మొదలయింది. 37 సం.ల వయస్సులోనే అతను ప్రాణంగా ప్రేమించిన భార్య చనిపోయింది. 'దారాషికో' యుద్ధంలో పెద్దకొడుకు చనిపోయాడు. ప్రపంచ ప్రఖ్యాతమైన 'తాజ్ మహల్'ను నిర్మించి, చివరకు తన కొడుకైన ఔరంగజేబు చేతిలో ఖైదుగా మరణించాడు. కోహినూర్ వజ్రం మొగల్ సామ్రాజ్యాన్ని పతనం చేసేసింది. ఆ రకంగా వరుసగా ఏడుగురు చక్రవర్తుల జీవితాల అంతం చూసింది ఆ వజ్రం. కోహినూర్ వజ్రాన్ని ధరించిన ఆఖరి హిందూ చక్రవర్తి పంజాబ్‌ను ఏలిన 'రంజిత్ సింగ్' 1949లో తెల్లవారితో కుదుర్చుకొన్న సంధి నిమిత్తం దానిని వారికి ఇచ్చాడు. ఆనాటి గవర్నర్ జనరల్ అయిన 'లార్డ్ డల్‌హౌసీ' దానిని బ్రిటిష్ మహారాణి 'క్వీన్ విక్టోరియా'కు బహుమతిగా ఇవ్వటంతో అది భారతదేశాన్ని దాటి పోయింది. ●